తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
శనివారం
20 జూలై 2024
Follow :

### రాయదుర్గం ప్రభుత్వ పాఠశాల
## జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించండి
**ఎమ్మెల్యే అరికెపూడికి విద్యా కమిటీ వినతి**



**శేరిలింగంపల్లి, జూలై 19 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి రాయదుర్గం ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ విద్యా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం పరిధి ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కొరత ఉన్నదని తెలియజేస్తూ విద్యా కమిటీ ప్రతినిధులు తనను కలవడం జరిగిందని, తప్పకుండా సమస్య పరిష్కారానికి సహాయ సహకారాలు అందించడంతోపాటు వాటిని పూర్తి చేయుటకు ముందుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమాజ నిర్మాణానికి, మనుషుల మార్గ నిర్దేశానికి తోడ్పాటున అందించే విద్య విషయంలో ఉపేక్షించేది ఉండదని, స్వతహాగానే చదవండి తాను ఎంతో ఇష్టపడతానని ఇందులో భాగంగానే రాయదుర్గం ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కళశాల లో మౌళికవసతులు తప్పకుండా కల్పించి తీరుతానని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. పాఠశాల కళాశాల అభివృద్ధి కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సహకారం అందిస్తూనే త్వరలోనే డిగ్రీ కాలేజ్ ని ఏర్పాటు చేయడానికి అన్ని రకాలుగా సాధ్యా సాధ్యాలను పరిశీలించి డిగ్రీ కాలేజ్ ఏర్పాటును సైతం పూర్తి చేసుకుంటామని ఆయన భరోసాని వ్యక్తంచేశారు. ఇప్పటికే మాదాపూర్ డివిజన్ పరిధి ఖానంమెట్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు స్థలం కేటాయించడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో కి తీసుకు వస్తామని ఎమ్మెల్యే విద్యా కమిటీ ప్రతినిధులకు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం విద్యా కమిటీ సభ్యులు కృష్ణ గౌడ్, నరేందర్ ముదిరాజ్, సురేష్, ప్రభాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి తాసిల్దార్ కార్యాలయంలో (రియల్ )దాడి
**అధికారుల ముందే పరస్పరం రాళ్లతో దాడి**





**వికారాబాద్ జిల్లా బ్యూరో/మర్పల్లి జూలై 19 (జనంసాక్షి) :** భూముల రేట్లకు రెక్కలు రావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మధ్య పోటీ పెరిగింది. తక్కువ ధరకు భూమి అందుబాటులో లేకపోవడంతో ఒకే భూమికోసం పరస్పరం పోటీపడి ఇరువురు పరస్పరం దాడి చేసుకుని స్థాయికి చేరింది ఇనాం భూముల భూముల విషయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మధ్య గొడవ జరిగి తాసిల్దార్ కార్యాలయంలోని అధికారుల సాక్షిగా ఇరువురు పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ సంఘటన మరుపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగింది.

వార్త మెయిన్‌లో..

## నిషేధిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



**పెద్దేముల్ జులై19 (జనంసాక్షి) :** అక్రమంగా నిషేధిత గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పెద్దేముల్ ఎస్సై గిరి తెలిపారు. శుక్రవారం పెద్దేముల్ మండలం అత్కూర్ గ్రామ సమీపంలో పెద్దేముల్ ఎస్సై గిరి వారి సిబ్బందితో వెహికల్స్ చెక్ చేస్తుండగా.. తట్టేపల్లి నుండి తాండూర్‌వైపు వస్తున్న ప్యాసింజర్ ఆటోను చెక్ చేయగా ఆటోలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన గుట్కా పొగాకు ప్యాకెట్లు ఉన్నట్లు వారు గుర్తించారు. అక్రమంగా గుట్కాలను తరలిస్తున్న వ్యక్తి గాజిపూర్ గ్రామానికి చెందిన సలాం పాషాగా గుర్తించారు. సలాం పాషాను విచారించగా కర్ణాటక రాష్ట్రం కుంచారం గ్రామం నుండి తెస్తున్నట్లు తెలిపాడు. నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని సలాం పాషాను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్ల 1030 ఉన్నట్లు గుర్తించారు. వాటి విలువ రూ.2390 వేలు అని తెలిపారు. అనంతరం పెద్దేముల్ ఎస్సై గిరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గుట్కాలను నిషేధించిది కనుక ఎవరు కూడా పాన్ షాప్ లో కిరాణా షాపుల్లో అమ్మకూడదు అమ్మితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు

## మానవ అక్రమ రవాణా నివారించాలి



**శంషాబాద్, జూలై 19 (జనంసాక్షి)**

మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని అసిస్టెంట్ డిఆర్‌డిఓ సూర్య రావు ఏపిఎం అహల్య అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ రంగారెడ్డి (శంషాబాద్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం స్థానిక డిఆర్‌డిఏ ఆఫీస్ మీటింగ్ హాల్ నందు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ సురేష్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా నిర్మూలన కోసం ప్రజ్వల సంస్థ గత 28 సంవత్సరాలనుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తు 28,600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించిందన్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక్టర్ సునీత కృష్ణన్ ఐసిడిఎస్ డిఆర్డిఏ పోలీస్ జుడికేల్ ఎడ్యుకేషన్ సంబంధిత డిపార్ట్‌మెంట్‌ల సహకారంతో పనిచేస్తున్నట్టు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో అన్ని మండలాల్లోని విలేజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్‌లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించేలా చేస్తూ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించాలో ఈ శిక్షణలో తెలిపారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రియాజుద్దీన్ ద్వారా ప్రత్యేక సెషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం సమాఖ్య జిల్లా ప్రెసిడెంట్ రాఘవ దేవి, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ ప్రజ్వల సిబ్బంది, అనిల్, మితాళి రాజ్, మండలంలోని వివోఏలు పాల్గొన్నారు.

### బిల్లు చెల్లించుమన్నందుకు...
## విద్యుత్ సిబ్బందిపై దాడి

- బిల్లు బకాయి రూ.9,858 చెల్లించమన్న సాయి గణేష్
- తీవ్రంగా ఖండించిన విద్యుత్ ఉద్యోగుల సంఘం
- దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



**ఖైరతాబాద్, జూలై 19 (జనం సాక్షి) :** ఎస్ఆర్ నగర్‌లోని కబీర్‌నగర్‌లో కరెంటు బిల్లు చెల్లించుమన్నందుకు విద్యుత్ సిబ్బంది సాయి గణేష్‌పై ఓ వ్యక్తి దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తీ వ్రంగా గాయపడిన కరెంటు సిబ్బందిని తోటి సిబ్బంది స్థానికులు కలిసి ఈఎస్ఐసీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం విద్యుత్ ఉద్యోగ సంఘం ఆగ్ర హం వ్యక్తం చేసింది. ఆ తర్వాత సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ సంఘ నాయకులు తెలిపిన వివరాలు ప్రకారం, ఎర్రగడ్డ ప్రాంతంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీకాంత్, మీటర్ రీడర్ సాయి గణేష్ ఉదయం మోతీనగర్ మీటర్ రీడింగ్‌కు వెళ్లారు. మోతీనగర్‌లోని రాముల పేరిట ఉన్న ఇంటి వద్దకు వెళ్లి కరెంటు బిల్లు బకాయి రూ .9,858 చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఇంటి యజమాని కుమారుడు వచ్చి బిల్లు చెల్లించమని ఏం చేసుకుంటారో చేసుకోండని దురుసుగా ప్రవర్తించాడు. దీంతో విద్యుత్ సిబ్బంది ఎంసీబీ ఆఫ్ చేసి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విద్యుత్ నిలిపివేయడంతో పట్టలేని కోపంతో ఆ యువకుడు మీటర్ రీడర్ సాయి గణేశ్‌ను పిడి గుద్దులతో తీవ్రంగా కొట్టి, మీదపడి తన్నాడు. అడ్డుకోబోయిన శ్రీకాంత్‌పై దాడి చేశారు. ఈ సంఘటనలో సాయి గణేశ్ కుడి కన్ను, ఇతర శరీర భాగాలపై తీవ్ర గాయాలయ్యాయి. ఆ యువకుడిని స్థానికులు అడ్డుకోవడంతో అక్కడి నుంచి శ్రీకాంత్ అతనిని వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వైద్యుల పర్యవేక్షణలో అతడు చికిత్స పొందుతున్నాడు. వెంటనే బాధితులు సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సనత్‌నగర్ పోలీసులు బీఎన్ఎస్ చట్టం ప్రకా రం 142, 115 క్లాజ్-2 కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**విద్యుత్ ఉద్యోగ సంఘం తీవ్ర ఆగ్రహం**



మీటర్ రీడర్, లైన్ ఇన్‌స్పెక్టర్‌పై జరిగిన దాడిని విద్యుత్ ఉద్యోగ సంఘం తీవ్రంగా ఖండించింది. మీటర్ రీడర్లపై ఇటీవల దాడులు పెరుగుతున్నాయని అన్నారు. దీంతో తాము ఉద్యోగం చేయాలా వద్దా అనే సంశయం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటనపై యూనియన్ ప్రతినిధులతో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ సంఘటనను సీఎండీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. మీటర్ రీడర్‌పై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అమ్మ మాట అంగన్వాడి బాటలో మేయర్ నీలా గోపాల్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జూలై 19 (జనంసాక్షి)**

అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి శుక్రవారం బాచుపల్లి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు ఆమె అక్షరాభ్యాసం చేపించారు. అనంతరం నీలా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రెండున్నర ఇళ్ల వయసు నుంచే పిల్లలు విద్యకు ఆకర్షితులయ్యేలా అంగన్వాడి కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు. విద్యతోపాటు ఆరోగ్యం పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు నూతన బోధన పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాలను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే అంగన్వాడి కేంద్రాలను బలోపేతం



చేయడానికి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సవిత జలంధర్ రెడ్డి, ఐ సి డి ఎస్ అధికారి, సిడిపిఓ డాక్టర్ శారద, సూపర్వైజర్ రేణుక, అంగన్వాడి టీచర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన స్థితిలో ప్రభుత్వ పాఠశాల

## కొత్త భవనానికి నిదులు మంజూరు చేయాలి
## దేవనూర్ మాజీ సర్పంచ్ ఆకుల శివకుమార్





**తాండూరు జులై 19(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాల ఆద్వన స్థితిలో ఉందని గ్రామ సర్పంచ్ ఆకుల శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండలం దేవనూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాల దినస్థితి లో ఉందని పెచ్చులు ఊడిపోతున్న పట్టించు కునే నాదడు కరువైయ్యారు. ఈ సందర్భంగా దేవనూర్ గ్రామ సర్పంచ్ ఆకుల శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుకునేదుకు పాఠశాలకు రావడానికి భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ప్రమాదపు అంచుల్లో విద్యాబోదన జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించి పాఠశాల మరమ్మత్తు లకు మరియు నూతన భవనానికి నిదులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పలుగుతాండ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



**దోమ (జనంసాక్షి) :** దోమ మండల పరిధిలోని పలుగుతాండ పాఠశాలలో శహనాజ్ టీచర్ సుమారు 12 ఏళ్లు విధులను నిర్వహించి బదిలీపై వెళ్లారు. పలుగుతాండ పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ ప్రజలు, విద్యార్థులు వీడ్కోలు పలికారు. శహనాజ్ టీచర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఈ పాఠశాలలో తన సేవలను విద్యార్థులకు అందించినట్టు తెలిపారు. చదువు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఇక్కడినుంచి బదిలీపై వెళు _న్నందుకు బాధగా ఉందన్నారు. సమావేశానికి ముఖ్యదిథిగా కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం లాల్యానాయక్ హాజరై మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు బదిలీలు సహజం అని, మనం ఏ స్కూల్‌లో పనిచేసినా విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జలలోద్దీన్, ఉపాధ్యాయులు చిరంజీవి సిఆర్పి రెడ్యానాయక్ పాఠశాల చెర్మాన్ నీలా బాయ్ అంగన్వాడీ టీచర్ లలిత ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలి

## మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 19(జనం సాక్షి) :** ప్రజా సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నామని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీలోని 13వ వార్డులో లక్ష్మీ నగర్ పార్క్ పనులను,అలాగే క్రికెట్ గ్రౌండ్ లో నిరుపయోగంగా ఉన్న బండారాళ్ళను తొలగించాలని క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ. సంజీవరెడ్డి.వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, స్థానిక నాయకుడు రవికాంత్ రెడ్డి, కాంట్రాక్టర్ కట్ట బ్రహ్మన్న, మనోజ్ పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌండ్ల సత్యనారాయణ గౌడ్



**మోమిన్ పేట జూలై 19 (జనం సాక్షి) :** రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా పేరు సంపాదించుకున్నారని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌండ్ల సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకు పాలాభిషేకం నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

# శాకాంబరి అవతారంలో రేణుక ఎల్లమ్మ తల్లి




**మల్కాజిగిరి,జూలై19 (జనంసాక్షి) :** దుర్గా నగర్ రేణుక ఎల్లమ్మ గుడిలో శాకంబరీ అవతారం లో అమ్మవారు దర్శనమిస్తున్నారు. దేవాలయ ప్రధాన అర్చకులు పాతూరి సత్యభాస్కర్ అమ్మవారిని శాకంబరి అవతారంలో అలంకరించడంతో పరిసర ప్రాంతాలలోని భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, కరణం గోపి, దుర్గాప్రసాద్, వీరస్వామి, కృష్ణ, సురేష్, హనుమంత్ రెడ్డి, సుజాత, కళావతి, మంజుల తదితరులు పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# హరీష్ రావు వెంటనే రాజీనామా చేయాలి

## మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ కేఎల్ఆర్



**మహేశ్వరం, జులై 19 (జనంసాక్షి) :** రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రుణమాఫీ చేస్తే హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవి కి రాజీనామా చేస్తామని ప్రగల్బాలు పలికాడని వెంటనే రాజీనామా చేయాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ అన్నారు. శుక్రవారం ఆర్కేపురంలోని ఎన్టీఆర్ నగర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డిలిఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీఎం చిత్రపటానికి క్షీరాభిషేక కార్యక్రమానికి కిచ్చన లక్మారెడ్డి (కెఎల్ ఆర్) టిపిసిసి ప్రతినిధి భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి లు హాజరయ్యారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్, పిట్ట హరినాథ్ రెడ్డి,బండి మధుసూదన్ రావు, జ్ఞానేశ్వర్ యాదవ్,కిరణ్, రమేష్ నేత, అక్బర్, లింగుస్వామి గౌడ్, దుబ్బాక శేఖర్, రాజు నాయక్, శేఖర్ ముదిరాజ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజు చేస్తాం

## రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు

### మాట ఇచ్చాం అమలుపరచాం : కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జూలై 19(జనంసాక్షి):** ఇందిరమ్మ రాజ్యంలో రైతులను రాజుగా చూడాలని గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే రైతు రుణమాఫీ పథకమని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా తలకొండపల్లి పరిధిలోని మెదక్ పల్లి,చౌదర్ పల్లి,గట్టు ఇప్పలపల్లి,గ్రామాలలో శుక్రవారం రైతులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ మిత్తిలకు కూడా సరిపోలేదని విమర్శించారు. ఒకేసారి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకుని సాహసోపేతమైన నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని అన్నారు.

**మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే**



తలకొండపల్లి మండలం చౌదర్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బిసా పర్వత్ రెడ్డి,ధనుగుల కృష్ణయ్య ఇటీవల కాలంలో అకాల మరణం చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని భరోసనిచ్చారు.అనంతరం ధనుగుల కృష్ణయ్య కుటుంబ సభ్యులకు 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి మోహన్ రెడ్డి,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,జిల్లా నాయకులు డేవిడ్,కాకి కృష్ణ,రవీందర్ యాదవ్,అజీమ్,ఆరిఫ్,జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచులు పయ్యావుల రమేష్,జైపాల్ రెడ్డి, రఘుపతి,శ్రీశైలం,కసిరెడ్డి విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట్, జూలై 19 (జనంసాక్షి) :** రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని సంగేమ్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం కేశంపేట మండల కేంద్రంలో పాటు కొత్తపేట్ గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతు సంబరాలకు హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, రైతులు ఘన స్వాగతం పలికారు. కొత్తపేట గ్రామంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి బతుకమ్మ ఆడారు. గ్రామ ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించారు.





ర్యాలీలో భాగంగా ఎమ్మెల్యే ఎద్దుల బండిపై నృత్యం చేస్తూ కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపారు. ఆయా గ్రామాల ప్రధాన కూడళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే సమక్షంలో రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తుందని అన్నారు. ఓ తాగుబోతోడు ఆరు గ్యారంటీలు ఎక్కడికి పోయాయని విమర్శిస్తున్నాడని బీఆర్ఎస్ సన్నాసులు కళ్ళు అప్పగించి చూస్తే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపిస్తుందని విమర్శించారు. పార్టీలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి కానీ మంచి ఎవరు చేశారో చెడు ఎవరు చేసారో ప్రజలు గమనించాలని సూచించారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఎలా కట్టుబడి ఉన్నారో అంతకుమించి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అపర్ణిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి , పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డికి ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి జగదీశ్వర్, నాయకులు కరుణాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, గిరి యాదవ్ , శ్రీధర్ రెడ్డి, రూప్లా నాయక్, భాస్కర్ గౌడ్, అంజయ్య, కోడూరు రాములు , రావుల పెంటయ్య, ఇబ్రహీం, వినయ్ రెడ్డి, తుమ్మల గోపాల్, రాజేందర్ రెడ్డి , పర్వతాలు, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.



## కుల మతాలకు అతీతంగా వేడుకలను జరుపుకోవాలి

### మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూలై 19 (జనంసాక్షి) : కుల మతాలకతీతంగా పండుగలను జరుపుకోవాలని నిజాంపేట్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాచుపల్లి 19వ డివిజన్ లో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన మదర్శబులా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం నీలా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిలవలాన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హోగం పాండు ముదిరాజ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సబితా జలంధర్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు, బాచుపల్లి గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**శంకర్పల్లి జూలై 19 (జనంసాక్షి) :** మండలంలోని ప్రధాన కూడలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన చేవెళ్ల ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ, ఉదయ మోహన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, శంకరయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత



**ఎల్బీనగర్ జులై 19 (జనం సాక్షి) :** అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి (ఎంసీఏ) నీ కలెక్టర్ ఆఫీసు లో మర్యాద పూర్వకంగా కలిసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ మాట్లాడుతూ నాగోల్ డివిజన్ లోని సర్వే నెంబర్-58 లోని పెండింగ్ లో ఉన్న ఇల్ల పట్టాలు తొందరగా కాలనీ వాసులకు అందజేయాలి అని ఫతుల్లగూడ లోని బతుకమ్మ కుంటను శాశ్వతం చేయాలని కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది..వారు సానుకూలంగా స్పందించడం జరిగింది..వీరితో పాటు నాయకులు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్, పంగా శ్యామ్ కుమార్,,ప్రభాకర్ గౌడ్ ,నరేందర్ రెడ్డి,అనితా తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

### కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగోని రామ్మోహన్ గౌడ్



**ఎల్బీనగర్ జూలై 19 (జనం సాక్షి) :** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్యెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ అన్నారు. ఆషాడ మాసంను పురస్కరించుకుని వనస్థలిపురం ప్రశాంత్ నగర్ కాలనీలో వెలసియున్న శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారిని శుక్రవారం శ్రీ శాకాంబరీ దేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్యెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు శ్రీ శాకాంభరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ సంరెడ్డి భుజంగ రెడ్డి , ప్రధాన కార్యదర్శి పద్మా రెడ్డి , కోశాధికారి వీరేశలింగం, కిరణ్, అరుణమ్మ ,పద్మజా రెడ్డి, వాణీ, మురళి కృష్ణ తదితరులున్నారు .

## ప్రభుత్వ స్థలం అని బోర్డ్ ఏర్పాటు చేయాలి

**మాజీ కార్పొరేటర్ రామావత్ పద్మ శ్రీను నాయక్**

**ఎల్బీనగర్ జూలై 19 (జనం సాక్షి) :** స్థలాలు కబ్జాకు గురికాకుండా ప్రభుత్వ హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేయాలని హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రామావత్ పద్మాశ్రీ నాయక్అన్నారు. మాజీ కార్పొరేటర్ రామావత్ పద్మ శ్రీను నాయక్ హస్తినాపురం డివిజన్ లోనీ నందనవనం లో ఆదర్శ్ నగర్ కాలనీ, వెనుకవైపు ప్రభుత్వ భూమి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నిర్మాణంలో ఉన్న పోలీస్ స్టేషన్, ప్రక్కన ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలమును కొంత మంది కబ్జా చెయ్యడానికి ప్రయాత్నించారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసాము. శుక్రవారం నాడు సరూర్ నగర్ ఎమ్మార్వో , ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి ,హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మశ్రీను నాయక్ వారితో కలసి ఆ ప్రభుత్వ స్థలం అని అధికారులు పరిశీంచారు. ఆ స్థలం యొక్క వివరాలను వారికి వివరించడం జరిగింది. అలాగే ప్రభుత్వ స్థలం అని బోర్డ్ పెట్టాలన్నీ కొరడం జరిగింది. గతంలో కూడ (జనవరి 14 /2017 )ఆ రోజు ఇలాంటి ప్రయత్నమే చేసారు. అప్పుడు ఉన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు కి ఫిర్యాదు చేయగానే సరూర్ నగర్ ఎమ్మార్వో వచ్చి కూల్చివేసారు.



## రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

- కాంగ్రెస్ పార్టీ నాయకుల,రైతులలో ఆనందోత్సవాలు
- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- ఇచ్చిన మాట నిలబెట్టుకుంది కాంగ్రెస్ పార్టీ : గురునాథ్ రెడ్డి




**కోడంగల్, జులై19 (జనంసాక్షి):** కోడంగల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే అది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. గురువారం రోజు లక్షలోపు రుణాలు తీసుకున్న రైతులకు మాఫీ చేస్తూ వారి వారి బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం డబ్బులు జమ చేసింది అన్నారు. కొడంగల్ నియోజకవర్గం రైతుల తరపునుండి సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా,కో ఆప్షన్ నెంబర్ మునీర్, పట్టణ అధ్యక్షుడు నహీం, మాజీ జెడ్పిటిసి ఏనుగుల భాస్కర్, కౌన్సిలర్ శంకర్ నాయక్ ,మాజీ సర్పంచులు సయ్యద్ ఆంజాద్, పకీరప్ప,కాశప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నందిగామ సాయిలు,వినోదు,గౌసన్,ఆసిఫ్ ఖాన్,అశ్వక్,మల్లేష్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్



**కోడంగల్ జులై19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ అమలు చేస్తూ తన నిబద్ధతను చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వికారాబాద్ జిల్లా రైతుసంఘం కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అభినందించారు. శుక్రవారం రోజు కొడంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ అందించాలని డిమాండ్ చేశారు. 2018 డిసెంబర్ 12 నుండి డిసెంబర్ 13 నుండి 2023 వరకు రుణమాఫీ అంటే చాలా మంది రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నిబంధనను తొలగించాలని,రుణమాఫీని ఒక పరిమిత కాలానికి కాకుండా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ ప్రతిరైతుకు అందేటట్లు చూడాలని, ఇలా జరిగితేనే రేవంత్ రెడ్డి రైతు పక్షపాతిగా నిలబడతారనీ,2018-2023 అనే నిబంధనతో చాలా మంది రైతుల నుండి వ్యతిరేతక వస్తుందని సూచించారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**కేశంపేట్, జూలై 19 ( జనం సాక్షి )** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గ్రామ సీనియర్ నాయకుడు బీస కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతులు క్షీరాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా మొదటి రుణమాఫీ చెక్కును అందుకున్న గ్రామానికి చెందిన మహిళ రైతు మలిపెద్ది చెన్నమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి , లాలమోని చంద్రయ్య , పోగుల భీమయ్య , నరసింహారెడ్డి, గుత్తి శేఖర్, రాఘవేందర్, గుత్తి చంద్రయ్య, పబ్బతి మల్లయ్య, పోగుల నర్సింలు , నిరంజన్, కందెన శివయ్య , అంతారం ఆంజనేయులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి సన్మానం



**యాలాల్ జులై 19 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో శుక్రవారం రోజు చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని యాలాల మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో తమ వెంట ఉన్న యాలాల మండల ప్రజలందరికి ఎంపి ధన్యవాదాలు తెలుపుతూ మండలములో ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా అట్టి సమస్యల పరిష్కారానికి మీ వెన్నంటూ ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, దేవనూర్ మాజీ సర్పంచ్ ఆకుల శివకుమార్, యాలాల మండల బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో మకర తోరణం ఏర్పాటు



**శామీర్ పేట (జనంసాక్షి) :** నల్ల పోచమ్మ ఆలయంలో దాత సహ కారంతో మకర తోరణం ఏర్పాటు చేశారు. మండల కేంద్రం శామీర్ పేట శ్రీనల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి శామీర్ పేటకు చెందిన డీజీ వెంకటేష్ గౌడ్ దాతగా ముందుకు వచ్చి మకర తోరణం శుక్రవారం అందజేశారు. బ్రాహ్మణుడు పవన్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మకర తోరణం అలంకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డి జి సాయిలు గౌడ్, అక్షయ్ కుమార్, నరేష్, సుధాకర్ రెడ్డి, ఆంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయం



**దౌల్తాబాద్ జులై 19(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని అన్నదాతలకు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీని అమలు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయం అని అల్లాపూర్, మరియు చల్లాపూర్ గ్రామలలోని రైతులు అన్నారు. ఈ సందర్బంగా గ్రామం లోని రైతులు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదం తెలపడంతో రాష్ట్రంలో అధిక శాతం ఉన్న సన్న కారు చిన్న కారు రైతులు లబ్ధి పొందాలని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రైతులను నిండా ముంచిందని అన్నారు. దేశ చరిత్రలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి దేశానికే వెన్నముకైన అన్నదాతల కళ్ళలో ఆనందం చూడాలని సోనియాగాంధీ ఆశయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ప్రజలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున అలాగే కొడంగల్ నియోజకవర్గానికి వేలాది రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తునమని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పెద్దలు,కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నర్సింగ్ విద్యార్థినుల స్నాతకోత్సవం

### డిగ్రీ విద్యార్థులకు గూగుల్ మెంటార్‌షిప్ ప్రోగ్రాం ప్రారంభం



**ఖైరతాబాద్, జూలై 19 (జనం సాక్షి) :** నగరానికి చెందిన మహిళా దక్షతా సమితి, బన్సీలాల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ విద్యా ర్థినుల మూడో బ్యాచ్ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేట్లు తమ డిగ్రీ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , గౌరవ అతిథులుగా రమేష్ ఎస్ దమానీ, ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ రమేష్ దమానీ, జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ డాక్టర్ రామ్ విలాస్ సాబూ, ఎండీఎస్ విద్యాసంస్థల ట్రస్టీలు సజ్జన్ కుమార్ గోయెంకా, ప్రకాశ్ గోయెంకా, అమెరికాలోని గూగుల్ డైరెక్టర్ షాలిన్ మాత్రి, మహిళా దక్షతా సమితి కార్యదర్శి అరుణా మలానీ, ఎండీఎస్ వి ద్యాసంస్థల అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్, నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ సుశీలా పాటిల్ పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థుల కోసం 'గూగుల్ మెంటార్ షిప్' ప్రోగ్రాంను ప్రారంభించడం హర్షణీయం అన్నారు.

## అలివేలు మంగమ్మ శివపార్వతులు వీరభద్ర స్వామిలకు ప్రాణ ప్రతిష్ట



**మోమిన్ పేట జూలై 19( జనం సాక్షి) :** మండల పరిధిలోని దేవరాపల్లి గ్రామ శివారులో ప్రతిష్టించిన శివ పార్వతుల అలివేలు మంగమ్మ వీరభద్ర స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయాలకు ఆది శంకరాచార్యుల పీఠాధిపతి తుని స్వామి చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తుని స్వామి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలని దేవుని కృప వల్లే మనిషికి సుఖసంతోషాలు కలుగుతాయని మానసిక ఉల్లాసం జరుగుతుందని తుని స్వామి తెలిపారు ఆషాడ త్రయోదశి పురస్కరించుకుని దేవరాపల్లి గ్రామ శివారులో నిర్మించిన ఆశ్రమంలో భక్తిశ్రద్ధలతో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి బ్రాహ్మణ పురోహితుల మధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం ఆశ్రమ పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు



## విద్యుత్ షాక్‌తో వ్యవసాయ కూలీ మృతి



**పెద్దేముల్ జూలై 19 (జనంసాక్షి) :** విద్యుత్ షాక్‌తో వ్యవసాయ కూలీ మృతిచెందిన సంఘటన పెద్దేముల్ మండలంలోని బండమీదిపల్లి గ్రామంలో గురువారం ఉదయం జరిగింది. గ్రామానికి చెందిన ఓర్సు.ఏలేష్ (40) గ్రామానికి చెందిన మదిరే రాజు అనేవ్యక్తి పొలంలో వ్యవసాయ కూలిగా పనిచేస్తుండేవాడు. అందులో భాగంగా ఎలేష్ నీళ్లు డ్రమ్ము తీసుకురావడానికి వెళ్ళాడు. ఇంతలో పొలం గట్టు దాటుతుండగా తన కాలికి విద్యుత్ షాక్ కొట్టడంతో ఎలేష్ అపస్మర స్థితిలోకి వెళ్ళాడు. గమనించిన చింతల రాములు, మదిరే రాజు, ఓర్సు పేలేష్, కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఎలేష్‌ను తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి సోదరుడు హనుమంతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు,పెద్దేముల్ ఎస్సై గిరి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ధ్యేయం

## చేవెళ్ల ఇన్చార్జి పామన భీమ్ భరత్



**చేవెళ్ల, జూలై 19 (జనంసాక్షి)** రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ధ్యేయమని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య లక్షణం అని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెనా భీమ్ భరత్ తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల ఇన్చార్జి పామెనా భీమ్ భరత్, రాష్ట్ర పోలీస్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై సీఎం చిత్రపటంతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి నామ నాగేశ్వరరావుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేశారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులందరూ ప్రభుత్వానికి రుణపడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, పిఎసిఎస్ చైర్మన్లు గోనె ప్రతాపరెడ్డి, నక్క బుచ్చిరెడ్డి, మాజి సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రెడ్డిశెట్టి మధుసూధన్ గుప్తా, మాజి ఎంపిటిసి రాములు, నాయకులు పడాల ప్రభాకర్, దయాకర్, పొట్ట రామకృష్ణ, మాణిక్య రెడ్డి, గొనే జంగా రెడ్డి, ప్రశాంత్, బాలయ్య, చేవెళ్ల నియోజకవర్గం లోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**శంషాబాద్, జూలై 19 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధిలోని రైతులతో కలిసి తెలంగాణ ముదిరాజ్ సంఘం చైర్మన్ బొర్ర జ్ఞానేశ్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్గ, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మిఠాయిలను తినిపించారు. రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి మైలారం సులోచన, మున్సిపల్ మాజీ అధ్యక్షులు కౌన్సిలర్ సంజయ్ యాదవ్, మాజీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్ పల్లి నరేందర్, అబ్దుల్ గని, శంషాద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరికాయ వేలం పాట రెండు లక్షల 65 వేలకు దక్కించుకున్న బోయ శ్రీనివాస్



**మోమిన్ పేట జూలై 19 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఎన్కతల శ్రీ శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో ఉన్న శనీశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం దేవాలయ శాఖ అధికారులు సమక్షంలో కొబ్బరికాయల వేలం పాటను పడగా బోయ శ్రీనివాస్ రెండు లక్షల 65 వేలకు సంవత్సరం పాటు కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్మకానికి వేలం దక్కించుకున్నాడు గత గతంలో కంటే ఈసారి 65000 ఎక్కువగా వచ్చాయని దేవాదాయ శాఖ అధికారి వై నరేందర్ తెలిపారు వేలంపాట దక్కించుకున్న బోయ శ్రీనివాసు అధికారులు పురోహితుల మధ్య ఘనంగా సన్మానించారు



# మల్ రెడ్డి రాంరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**ఇబ్రహీంపట్నం, జూలై 19 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిని శుక్రవారం యాచారం మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ జూబ్లీహిల్స్ లోని తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, పూలబోకెను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మల్ రెడ్డి రాంరెడ్డి ప్రజలకు సంపూర్ణ సేవలను అందించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. యాచారం మండలానికి ప్రత్యేక నిధులు వెచ్చించి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. మల్ రెడ్డి రాంరెడ్డిని కలిసిన వారిలో మారెడుపల్లి మల్లిఖార్జున్ రెడ్డి, సూదిని వేణుగోపాల్ రెడ్డి, తదితరులున్నారు.

# నేటి నుండి గురు పౌర్ణమి ఉత్సవాలు

## శ్యామ్ కుమార్ బాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్



**ఎల్బీనగర్ జులై 19 (జనంసాక్షి) :** గురు పౌర్ణమి సందర్భంగా నేటి నుండి దిల్సుఖ్నగర్ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణిమ ఉత్సవాలను 22 వరకు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేశామని దక్షిణ షిరిడిగా ప్రసిద్ధికెక్కిన సాయిబాబా ఆలయాన్ని దర్శించుకోవాలని అందుకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేశామని బాబా సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ శ్యాం కుమార్ మాజీ చైర్మన్ గుండా మల్లయ్య ప్రధాన కార్యదర్శి రఘుకుమార్ తెలిపారు. దేవాలయం ప్రతినిధులతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా బ్రోచర్ను ఆవిష్కరించడం జరిగింది. గురు పౌర్ణమి పర్వదినం రోజున ఆలయానికి రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులను అధికారులను వీఐపీలను ఆహ్వానిస్తున్నామని అందుకు అనుకూలంగా ఆలయం వద్ద బందోబస్తుతో పాటుగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాబా వారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. బాబా ఆలయం వెనుక భాగంలో భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని రెండు చోట్ల భోజన సౌకర్యాలు ఉంటాయన్నారు. దేవాలయంలో 108 కళాశాలతో పల్లకి సేవ ఆలయంలో కులాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్యాం కుమార్, ప్రధాన కార్యదర్శి రఘుకుమార్, శంకర్రావు, పద్మాకర్, ఆత్రే, రాజశేఖర్, కిరణ్ లతో పాటుగా ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు గుండా మల్లయ్య, వనం యాదయ్య, బచ్చు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి

## పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ కౌన్సిలర్ పండుగుల జయశ్రీ రాజు



**ఇబ్రహీంపట్నం, జూలై 19 (జనం సాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ పండుగుల జయశ్రీ రాజు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు మేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేయడం హర్షనీయమన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటే అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. రైతన్నల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డ్, బెల్టుల పంపిణీ





**శామీర్ పేట (జనంసాక్షి ) :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి చేయూత నివ్వాలని ట్రస్మా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి కోరారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండలం కేశవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అద్రాస్ పల్లి లోని ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులకు రూ.25 వేల విలువచేసే ఐడి కార్డులు, బెల్టులు, టైలను పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి తోడ్పాటునందించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానో పాధ్యాయులు సుబ్బారావు, రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ గోపాల్ చారి, అద్రాస్ పల్లి పంచాయతీ సెక్రెటరీ ఉషారాణి, బిల్ కలెక్టర్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** క్రీడా కారులకు క్రీడా దుస్తులను వ్యాయామ ఉపాధ్యాయుడు అందజేశారు. మూడు చింతలపల్లి మండలం కేశవరం పాఠశాలలో క్రీడా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి బదిలీపై శామీర్ పేటకు పీడీగా వెళ్తున్న గోపాల్ చారి విద్యార్థులకు రూ.10500 ఖర్చు చేసి క్రీడా దుస్తులను అందించాడు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు గోనె హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనపరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. క్రీడాకారులపై అభిమానంతో వ్యాయామ ఉపాధ్యాయుడు క్రీడా దుస్తులు అంద జేశారని, ఉపాధ్యాయునికి హనుమంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ చైర్మన్‌కు సన్మానం



**మహేశ్వరం జూలై 19 (జనం సాక్షి) :** నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ని తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవుల్లో అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్ది చైతన్య రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు

## పండుగ సంబరాల్లో తెలంగాణ రైతులు



**కూకట్‌పల్లి (జనంసాక్షి) :** పది సంవత్సరాల తర్వాత తెలంగాణ అంతట నిన్న ఒక పండగ వాతావరణం నెలకొంది. ఆషాడమాసంలో వచ్చే బోనాలు తెలంగాణా లో ఎంత ఆనందాన్ని కలిగిస్తాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రైతు సోదరీ సోదరీమణులకు ప్రకటించిన రైతు భరోసా కూడా అంతే ఆనందాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైతే ఆగస్టు 15 లోపు మొత్తం రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారో అలాగే అందులో భాగంగా మొదటి విడత కార్యక్రమాన్ని నిన్న ఆయన మరియు మా రాష్ట్ర మంత్రులు చేతులు మీదుగా లక్షలోపు రుణమాఫీ చేసి రైతు కళ్ళల్లో ఆనందాన్ని పంచారు. ఈరోజే కాదు ఏ రోజుకి ఎన్ని సంవత్సరాలైనా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాలు రైతులు పక్షపాతి. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రజాపాలనే మా కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని శేర్లింగంపల్లి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి శిరీష సత్తూర్ గగారు చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ మహిళలు మరియు రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**మొయినాబాద్, 19(జనం సాక్షి):** వాళ్లంతా పూర్వ విద్యార్థులు ఇరవై ఏండ్ల తరువాత కలుసుకున్నారు. మదుర జ్ఞాపకాలను పంచుకును పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. మొయినాబాద్ మండల కేంద్రంలోని మెథడిస్ట్ రూరల్ చిల్డ్రన్స్ హై స్కూల్లో 2004-05లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శుక్రవారం మండల పరిధిలోని సురంగల్ గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసి 20 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరు ఒక వేదిక మీద కలుసుకుని పాఠశాల నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పదవ తరగతిలో 80 మంది విద్యార్థులు ఉండగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి 40 మంది పూర్వ విద్యార్థులు వచ్చారు.. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం శ్రీకాంత్, కె.విక్రంరెడ్డి,సీ మధుసుదన్లెడ్, ఎన్ మహేందర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు ఇవ్వకూడదు

### మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న మంచాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల రిలే దీక్షలు




**ఇబ్రహీంపట్నం, జూలై 19 (జనంసాక్షి) :** మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు ఇవ్వకూడదని, పెండింగులో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న డిమాండ్ చేశారు. శుక్రవారం పెండింగులో ఉన్న బిల్లులు వేతనాలు ఇవ్వాలని, వంట పనిని ప్రైవేటు సంస్థలకు ఇవ్వవద్దని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే దీక్షల్లో 5 వ రోజు మంచాల మండల కేంద్రంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మధ్యాహ్న భోజన పథకంలో 22 సంవత్సరాల నుండి పని చేస్తున్నారని, డ్వాక్రా సంఘాల నుండి మహిళలను ఈ పథకంలోకి తీసుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2400 మంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. ఏళ్ల తరబడి కార్మికులు బిల్లులు వేతనాలు సకాలంలో రాకపోయినా అప్పులు చేసి వంటలు చేసి పెడుతున్నామని అన్నారు. ఇప్పుడు ప్రైవేట్ సంస్థలకు ఇస్తే వారంతా రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు సంస్థలకు ఇచ్చేది లేదని చెప్పి ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఏడు మండలాలు అక్షయపాత్రకు ఇవ్వాలనుకొంటుందని విమర్శించారు. బాలాపూర్, అబ్దుల్లాపూర్మెట్టు, హయత్నగర్, నందిగామ, మహేశ్వరం, శంషాబాద్, కొత్తూరు, మండలాల్లో అక్షయ పాత్ర సంస్థకు ఇవ్వాలని చూస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయాన్ని వెనుక్కి తీసుకోవాలని కోరారు. పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని లేని యెడల మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కోశాధికారి సరిత, నాయకులు అలివేలు, లక్ష్మమ్మ, జంగమ్మ, మస్రు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి : చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**6కీసర, జులై 19 (జనంసాక్షి)** విద్యార్థుల ఆహార విషయంలో ఎటువంటి అశ్రద్ధ చేయవద్దని, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రైమరీ పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. విద్యార్థులను మధ్యాహ్న భోజనం గురుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గదులను, సరుకులు, పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్యం పై జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కీసర, జులై 19 (జనంసాక్షి) :** 11 కెవి బండ్లగూడ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా మున్సిపాలిటీలోని ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. మోడీ అపార్ట్‌మెంట్లు, కెఎస్ఆర్ టౌన్‌షిప్, అరుంధతి కాలనీ, ప్రజా సాయి గార్డెన్, రామ కృష్ణ నగర్, సంతోష్ నగర్, ఐకం కంపెనీ, వీకర్ సెక్షన్ కాలనీలో విద్యుత్ ఉండదని, అలాగే 11 కేవి సాయి బాబా టెంపుల్ ఫీడర్ పరిధిలోని ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు సాయి బాబా కాలనీ, తూర్పు గాంధీనగర్, ప్రశాంత్ నగర్, సాయిధరాణి కాలనీ, రాజ్‌సుఖ్ నగర్, సాయిమహిమ నేతాజీ నగర్, హనుమకొండ కాలనీ, తూర్పు హనుమాన్ నగర్, గౌరీ ఎన్‌క్లేవ్, లోకేశ్వర్ నగర్, నాగారంలోని అన్నపూర్ణ కాలనీ, 11 కెవి ఎస్.వి. నగర్ ఫీడర్ పరిధిలోని మధ్యాహ్నం 12.30 నుండి 1.00 గంటల వరకు ఉషోదయ్ కాలనీ, రేణుకా ఎల్లమ్మ కాలనీ, ఎస్వి నగర్, పిఎమ్ఆర్ ఎన్‌క్లేవ్, ఎస్ ఎమ్ హెచ్ ప్లాజ్జా, వెంకటాద్రి నారాయణ కాలనీ, వివిఎస్ నారాయణ కాలనీ, మా, గార్డెన్ భ్రమహయ్య కాలనీ, ఈశ్వర పురి కాలనీ, సాయి నివాస్ నగర్, జిపి కాలనీ, సాయి శుక్లా కాలనీ, కె కె గార్డెన్, సంగ మిత్ర కాలనీ, 11 కెవి అయ్యప్ప, విజయపురి ఫీడర్‌లలో మధ్యాహ్నం 1.30 నుండి 2.00 గంటల వరకు దుర్గయ్య కాలనీ, మున్సిపల్ ఆఫీస్, భవానీ నగర్, విజయ పురి కాలనీ, ఎస్.వి.నగర్, మామిడ్ నగర్, బాబూజీ నగర్ నాగారంలోని నారాయణ కాలనీ, నాగారం మెయిన్ రోడ్డులలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు, ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ ఇంజినీర్ జె.కామేశ్వరరావు కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేఖం చేసిన ఉద్దమర్రి గ్రామ రైతులు



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** ఉద్దమరి రైతు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసినందున ఉద్య మరి రైతులు ఆనందం వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రి కి పాలాభిషేకము చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సంఘం అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి మాజీ అధ్యక్షులు పి.బాల నరసింహ, డి.వెంక టేష్ ఎన్. విష్ణు పి.బలరాంరెడ్డి పి.వెంకట్ రెడ్డి, ఎన్.ప్రభాకర్ రెడ్డి,ఎస్.రాజిరెడ్డి ఆంజనేయులు రైతు సంఘం సభ్యులు ఏ.మల్లేశ, కె.నర్సింహులు, రాములు, ఎన్.ఆగయ్య ఎన్.బాల్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**చేవెళ్ళ, జులై 19 (జనంసాక్షి) :** చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన చెక్కులు నియోజకవర్గనికి చెందిన 55 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 99 వేలు సిఎం సహాయ నిది ద్వారా అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని మండలాల వారీగా చెక్కుల వివరాలు వెల్లడించారు. చేవెళ్ళ మండలంకు రూ.5లక్షల 24వేలు, మొయినాబాద్ మండలంకు రూ.3లక్షల 14వేల 500 వందలు, శంకర్ పల్లి మండలంకు రూ.4లక్షల 85వేల 500 వందలు, నవాబ్ పేట్ మండలంకు రూ.1లక్ష 93 వేల చెక్కులు పంపిణి చేయగా షాబాద్ మండలంకు రూ.2లక్షల 82వేల చెక్కులు హర్హులైన లబ్ధిదారులకు అందజేశామన్నారు. అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నీరుపేదలకు కుటుంబాలకు సిఎం సహాయ నిధి ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. ప్రజా పాలనలో ప్రజాభివృద్ధిలో భాగమై వారి సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతనలో ఇచ్చిన హామీల ప్రజా సంక్షేమ పథకాలు విడతల వారీగా అమలుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, గిరిధర్ రెడ్డి, జనార్ధన్, దశరథ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** లక్ష్మాపూర్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి రుణ మాఫీ చేసినందుకు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కటికల గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, నాయకులు వీరేశంగుప్తా, కొమ్ము లక్ష్మణ్, సంతోష్ గౌడ్, కటికల వెంకటస్వామి, జయల పాండు, కమ్మరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.